349)లలిత/సావేరి

ప॥ అవధారు పరాకుసేయకు మపరాధముగా నెంచకు। వివరింపగ నీవే గతి విష్ణుడ మన్నించగదే॥

చ॥ నాకునాకే నీసన్నిధానము గల్పించుకొని। చేకొని విన్నపములెల్లా జేయుచున్నాడను।
కాకుసేసి నన్ను వీడెంత గట్టువాయయనక। శ్రీకాంతా నీవింతట నుందవు చిత్తగించి వినవే॥

చ॥ చూచిచూచి నీమూరితి నాసొమ్ముగ జేసుకొని। చేచేత నాలో ధ్యానముసేయుచున్నాడను।
కాచుకొని వీనికి నాకూ గారణమేమనక। యేచోటా నీరూపమే హరి యెదలో నుండగదే॥

చ॥ కోరికోరి నేనూరక నీకొలువుగడించుకొని। చేరి నీవూడిగములు చేయుచున్నవాడను।
యీరీతులు శ్రీవేంకటేశ్వర యివి యేటిసలిగెలనక। నారాయణ సర్వేశ్వరుడవు నన్ను నేలగదవే॥